306) సాళంగనాట

ప|| అన్నిటా నీపెంపు వింత హనుమంత నీ- | వున్నచోటు నిశ్చింతమో హనుమంతా ||

చ|| రామునిసేనలు గాచి రావణుగర్వ మణచి | ఆముకొన్న బలవంత హనుమంతా |
గోమున జలధి దాటి కొండతో సంజీవి దెచ్చి | ధీమంతుడవైతి వింత దివ్యహనుమంత ||

చ|| చుక్కలు మొలపూసలై సూర్యమండలము మోచె | అక్కజపునీరూపంత హనుమంత |
చొక్కమై మీ రుండగాను సుగ్రీవాదులకెల్లా | అక్కర లే దించుకంతా హనుమంతా ||

చ|| జంగచాచి చేయెత్తి సరి బిడికిలించుక | అంగము నిక్కించి తెంత హనుమంత |
బాగగు శ్రీవేంకటాద్రిరామునిదేవి కిచ్చితి- | వంగులియ్యక మొక్కంత హనుమంతా ||